ONE click
ePaper
www.shanmukhavelugu.com

షణ్ముఖ
SHANMUKHAVELUGU వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 255
సోమవారం 28 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

కూటమిలో సమన్వయమే స్థానిక ఎన్నికల్లో విజయానికి కీలకం



స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా విశాఖలో ఎన్డీఏ సమన్వయ సమావేశం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 27)

టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, ప్రజాప్రతినిధులు హాజరురాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి కార్యాచరణను ముమ్మరం చేసింది. క్షేత్ర స్థాయిలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల మధ్య సమన్వయం సాధించి, సమష్టిగా ముందుకు సాగేందుకు అవసరమైన వ్యూహాలపై చర్చించేందుకు విశాఖలో ▶మిగతా 2లో

దేశంలోనే తొలి ఎల్ఎన్జీ రైలు.. ప్రారంభించిన అమిత్ షా

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 27)





దేశ రైల్వే వ్యవస్థను ప్రధాని నరేంద్ర మోదీ సమూలంగా మార్చారని కేంద్ర మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. గుజరాత్‌లోని సబర్మతి రైల్వేస్టేషన్‌లో దేశంలోనే మొట్టమొదటి ఎల్ఎన్జీ రైలును పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ప్రసంగిస్తూ.. కాంగ్రెస్ తన పాలనలో కుంభకోణాలు తప్ప ఇంకేమీ చేయలేదని విమర్శించారు. మరోవైపు.. గత 12 ఏళ్లలో మోదీపై ఎవరూ అవినీతి ఆరోపణలు చేయలేక పోయారని అన్నారు. అర్థరహితంగా మాట్లాడే ▶మిగతా 2లో

ఒకటి కాదు రెండు సార్లు మొజ్తబాపై దాడులు..



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, సెప్టెంబర్ 27)

ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభించిన ప్రారంభంలోనే మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించిన సంగతి తెలిసిందే. ఆ దాడిలో ఆయన కుమారుడు, కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా కూడా మరణించినట్లు తొలుత వార్తలు వచ్చినప్పటికీ.. దాడుల నుంచి ఆయన త్రుటిలో బయటపడినట్లు ఇరాన్ వెల్లడించింది. ఫిబ్రవరిలో జరిగిన ఈ ఘటన గురించి ఇరాన్ అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్ సభ్యుడు మొహ్సెన్ హెయ్‌దరీ తాజాగా కీలక విషయాలు వెల్లడించారు. తమ అగ్రనేతపై దాడి జరిగింది ఒకసారి మాత్రమే కాదని.. రెండు సార్లు అమెరికా ఆయనను లక్ష్యంగా చేసుకుందని తెలిపారు. 'అలీ ఖమేనీ సహా కీలక నేతలు ఓ భవనంలో సమావేశమైన సమయంలో అమెరికా దాడులు చేసింది. ఈ ఘటనలో మాజీ సుప్రీం నేత ప్రాణాలు కోల్పోయారు. తీవ్రంగా గాయపడిన మొజ్తబాను వైద్యం కోసం వెంటనే ఓ ఆస్పత్రికి తరలించాం. అనంతరం అమెరికా-ఇజ్రాయెల్ దళాలు ఆ ఆస్పత్రిపై కూడా విరుచుకుపడ్డారు. దీంతో అది పూర్తిగా ▶ 2లో

లీడర్స్ వాంటెడ్.. రాయలసీమలో జనసేనకు పెద్ద సవాల్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 27)

కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామ్య పక్షం జన సేన పార్టీలో చేరికలపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. సహజంగా అధికారంలో ఉన్న పార్టీల్లో చేరికకు నేతలు క్యూ కడుతుంటారు. కానీ, జన సేన పార్టీ మాత్రం ఎవరు చేరుతారా? అని ఎదురు చూస్తోందన్న టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా పార్టీ స్థాపించిన 12 ఏళ్ల తర్వాత కూడా రాష్ట్రంలో ఆ పార్టీకి సరైన నాయకత్వం లేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కోస్తాలో గోదావరి జిల్లాలతోపాటు విశాఖ, ఉమ్మడి కృష్ణా జిల్లాలలో తప్ప రాష్ట్రంలో మిగిలిన జిల్లాల్లో జనసేన పార్టీ ఇప్పటికీ నాయకత్వ సంక్షోభంతోనే ఉందని వ్యాఖ్యానిస్తున్నారు. ఉత్తరాంధ్రలోని ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఒక్కొక్క ఎమ్మెల్యే ఉన్నప్పటికీ జిల్లాలో అన్ని నియోజకవర్గాలను ప్రభావితం చేయగలిగే నాయకులు లేని లోటు స్పష్టంగా కనిపిస్తోందని అంటున్నారు.అదేవిధంగా



రాయలసీమ ప్రాంతంలో కూడా జనసేన పార్టీకి సరైన నాయకత్వం లేదని అంటున్నారు. ఈ ప్రాంతంలోని నాలుగు ఉమ్మడి జిల్లాలతోపాటు ఉమ్మడి నెల్లూరు జిల్లాలో బలమైన నేతలు లేని లోటు స్పష్టంగా కనిపిస్తోందని అంటున్నారు. పార్టీ అధికారంలో ▶ 2లో

పల్లె పండుగ 3.0

ఈ నెల 29న రామాపురంలో చంద్రబాబు, పవన్ పర్యటన



ఈ నెల 29న 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం ప్రారంభం

నెల్లూరు జిల్లా రామాపురంలో సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ పర్యటన

గ్రామాల అభివృద్ధి కోసం రూ.10 వేల కోట్ల నిధులు కేటాయింపు


పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే

సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పిలుపు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 27)

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'పల్లె పండుగ 3.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ నెల 29న నెల్లూరు జిల్లా, ఉదయగిరి నియోజకవర్గంలోని రామాపురంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. వీరి పర్యటనతో రామాపురంలో సందడి వాతావరణం నెలకొంది.రాష్ట్రంలోని పల్లెల రూపురేఖలను సమూలంగా మార్చాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా రూ.10,000 కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించింది. ఈ నిధులతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం, పారిశుధ్యం మెరుగుపరచడం, తాగునీటి సౌకర్యం, రహదారుల నిర్మాణం వంటి కీలక పనులను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పంచాయతీ గ్రాంట్లు, గ్రామీణాభివృద్ధి పథకాలకు పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది.సీఎం, డిప్యూటీ సీఎం పర్యటన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. సభా ప్రాంగణం, భద్రతా చర్యలు, పార్కింగ్ సౌకర్యాలను నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేశ్ స్వయంగా పర్యవేక్షించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మరోవైపు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కూటమి నేతలు సమాయత్తమవుతున్నారు. కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ, ఉదయగిరి నియోజకవర్గంలోని ▶ 2లో

ఉగ్రవాదం ఉన్నంతకాలం.. మా దాడులకు సిద్ధంగా ఉండండి: పాక్‌కు రాజ్‌నాథ్ హెచ్చరిక



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 27)

జాతీయ భద్రత విషయంలో భారత్ ఎన్నడూ రాజీ పడబోదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొ న్నారు. ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా వారిని అంతం చేయ డానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేస్తే.. దాని ఫలితానికి సిద్ధంగా ఉండాలని పాకిస్థాన్‌ను హెచ్చరించారు. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుంది తప్ప యుద్ధాన్ని గానీ.. మరో దేశ భూభాగాన్ని గానీ కోరుకోదన్నారు. ఎవరిపైనా బెదిరింపులకూ పాల్పడబోదన్నారు. అయితే ఈ మౌనాన్ని బలహీనత అనుకుంటే తగిన రీతిలో బదులిస్తుందని హెచ్చరించారు. జాతీయ మీడియా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఏదైనా సమస్యను పరిష్కరించడానికి మేము మొదట చర్చలను ▶ 2లో

లోకేష్ చుట్టూ అల్లుకున్న వైసీపీ వ్యూహం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 27)



నారా లోకేష్ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో రెండోసారి మంత్రి. గతంలో టీడీపీ హయాంలో రెండేళ్ళ పాటు మంత్రిగా పనిచేశారు. ఆనాడు ఆయన ఎమ్మెల్సీగా ఉన్నారు. ఇపుడు మంగళగిరి నుంచి బంపర్ మెజారిటీతో గెలిచి రాష్ట్ర స్థాయిలో సంచలనం సృష్టించారు. అంతే కాదు ఆయన కూటమి ప్రభుత్వంలో అత్యంత ముఖ్య భూమిక పోషిస్తున్నారు. చంద్రబాబు పవన్ తో పాటు లోకేష్ పేరు కూడా ఉంటోంది. అలా కూటమికి ముగ్గురూ రధ సారధులుగా సాగుతున్నారు అన్న పేరు అయితే వచ్చింది. ఇక టీడీపీలో లోకేష్ పాత్ర చాలా ప్రాధాన్యత తో కూడుకున్నది. ఆయన జాతీయ స్థాయిలో వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొనసాగుతున్నారు. ఒక విధంగా పార్టీ మొత్తం బాధ్యతలను ఆయన తన భుజ స్కందాల మీద వేసుకున్నారని అంటున్నారు.

రెండెళ్ళలోనే :ఇక లోకేష్ ఇమేజ్ అన్నది కూటమి ప్రభుత్వంలో బాగా ఉంది. ఆయన రాజకీయం కూడా రాటు తేలుతోంది. చంద్రబాబు సీఎం గా ఉన్నా డైనమిక్ లీడర్ గా లోకేష్ సత్తా చాటు తున్నారు. సాధారణంగా చంద్రబాబు వంటి వట వృక్షం ▶ 2లో

విద్యార్థుల శాంతియుత ధర్నా హక్కుకు కోర్టుల రక్షణ

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 27)



వివిధ సమస్యలపై శాంతియుతంగా ధర్నాలు నిర్వహించుకునే విద్యార్థుల ప్రాథమిక హక్కుకు రక్షణ కల్పించేందుకు న్యాయవ్యవస్థ కట్టుబడి ఉందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. విద్యార్థుల హక్కులకు భంగం కలిగినప్పుడే కోర్టులు మరోవిధంగా ఆలోచించబోవని స్పష్టం చేశారు. పట్నాలోని చాణక్య నేషనల్ లా వర్సిటీలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో జస్టిస్ సూర్యకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ▶ 2లో

సన్ ఆఫ్ బొత్స...సొంత ఇలాకాలో మెరిసేనా ?



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 27)

సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ రాష్ట్ర నేతగా ఎదిగిన క్రమంలో ఆయన తరఫున జిల్లా రాజకీయాలను మొత్తం చూసి నమ్మిన బంటుగా ఉన్న వారు చిన్న శ్రీను. దగ్గర బంధుత్వం ఉన్నా కూడా దానికి మించి గురు శిష్య బంధమే ఈ ఇద్దరినీ నడిపించింది అని చెబుతారు. బొత్స వ్యూహాలు ఆయన చాతుర్యం, పట్టూ అన్నీ కూడా అచ్చంగా అభ్యసించి అందుకున్న వారుగా చిన్న శ్రీనుని చెబుతారు. బొత్స ఆలోచనలను అమలులో నూరు శాతం పక్కాగా నెరవేర్చిన క్రెడిట్ కూడా ఆయనదే అని అంటారు. అలాంటి చిన్న శ్రీను వైసీపీని వీడి టీడీపీలోకి చేరడం బొత్సకు నిజంగా భారీ షాక్ అని చెప్పాలి. చిన్న శ్రీను ఉన్నారన్న నిబ్బరంతో ఆయన అంతే స్థాయి నేతను మరొకరిని తయారు చేసుకోలేకపోయారు. దాంతో ఇపుడు ఆయన రాజకీయానికి అదే పెద్ద లోటుగా మారుతోంది అంటున్నారు. ▶ 2లో

ఉద్యోగుల సంక్షేమం పట్ల ప్రభుత్వం పూర్తి సానుకూలం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 27)



విజయవాడలో స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల ఆందోళనపై మంత్రి డీఎస్‌బీవీ స్వామి స్పందించారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వం పూర్తి సానుకూలంగా ఉందన్నారు. సచివాలయ సిబ్బంది రెగ్యులరైజేషన్, సౌకర్యాల విషయంలో రాజీ పడబోమని తెలిపారు. పాత బకాయిలు, ప్రమోషన్ల ప్రక్రియను వేగవంతం చేస్తున్నామన్నారు. గతంలో ఇవ్వాల్సిన రెగ్యులరైజేషన్‌ను తమ ప్రభుత్వమే అమలు చేసిందని తెలిపారు. ఉద్యోగుల డిమాండ్ మేరకు నోషనల్ ఇంక్రిమెంట్స్ ఫైల్‌ను ఆర్థిక శాఖకు ▶ 2లో

జిల్లా కో కన్వీనర్‌గా మీసాల శ్రీనివాసరావు నియామకం



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, సెప్టంబర్ 27)
భారత చైతన్య యువజన పార్టీ గ్రామ, మండల స్థాయిలో బలోపేతమే లక్ష్యంగా తమ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ పనిచేస్తున్నట్లు ఆ మేరకు జిల్లా కమిటీలను ఏర్పాటు చేసినట్లు అద్దంకి నియోజకవర్గ ఇంచార్జ్, రాష్ట్ర పొలిటికల్ ఎసెన్స్ కమిటీ సభ్యురాలు సామ్రాజ్యం తెలిపారు. ఈ మేరకు ప్రకాశం జిల్లా భారత చైతన్య యువజన పార్టీ కోకన్వీనర్ గా మీసాల శ్రీనివాసరావును తమ అధిష్టానం నియమించినట్లు ఆమె చెప్పారు. ఈ సందర్భంగా మీసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి పదవి బాధ్యతలు అప్పజెప్పిన తమ అధినేత రామచంద్ర యాదవ్, పార్టీ అభివృద్ధి కన్వీనర్ ఆదిశేషు, రాష్ట్ర కార్య నిర్వాహకులు శ్రీనివాసరావు, పొలిటికల్ ఎసెన్స్ కమిటీ సభ్యురాలు సామ్రాజ్యం, ప్రకాశం జిల్లా కోకన్వీనర్ హరి నారాయణ లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. అంతఃకరణ శుద్ధితో తనకిచ్చిన పదవికి న్యాయం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మీసాల శ్రీనివాసరావు తెలియచేశారు.

ఘనంగా 9వ జాతీయ పోషణ మాసం





(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టంబర్ 27)
పామూరు మండలం దొడ్డ వెంకటపల్లి అంగనవాడి కేంద్రం నందు "మన అంగన్వాడి– మన బాధ్యత" అనే నినాదంతో 9వ జాతీయ పోషణ మాసం 2026 అవగాహన కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార పదార్థాలతో "లోగో" ను, స్థానికంగా లభించే పోషకాహార స్టాల్ ను కేంద్రంలో ప్రదర్శించడమైనది. ఈ సందర్భంగా పార్వతి మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు, కిషోర్ బాలికలు, చిన్నపిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించి, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అయిదు ప్రధాన అంశాలైన ఆహార వైవిధ్యం తగినంత ప్రోటీన్, అంగన్వాడీ కేంద్రంలో తాజాగా వేడిగా ఉండిన భోజనం, మెనూ చార్ట్ ప్రదర్శన వివరణ, ఏఎంసీ కమిటీల పర్యవేక్షణ, జవాబుదారితనం, బాల్య వికాసం కొరకు పోషణ, ప్రారంభ ప్రేరణ, విద్య, ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం గురించి, ఆహారంలో మునగాకు వినియోగం, న్యూట్రి గార్డెన్స్ పెంపకం, జంక్ ఫుడ్ ,ప్యాకెట్ ఫుడ్ కు దూరంగా ఉండాలని, ఇంటి ఫుడ్ కే ప్రాధాన్యత ఇవ్వాలని అవగాహన కలిగించారు. తదుపరి పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామంలో పోషకాహార ప్రాముఖ్యత పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఫణి కుమారి, ఖాజాబీ, కృష్ణవేణి, హెల్పర్స్ మల్లేశ్వరి, రజి మున్నీసా, గ్రామంలోని గర్భవతులు, బాలింతలు, కిశోర్ బాలికలు, ఏఎంసి సభ్యులు, డ్వాక్రా సభ్యులు, పిల్లలు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

పల్లె పండుగ 3.0

జనసేన, బీజేపీ నాయకులతో సమావేశమై ప్రజా సమీకరణపై చర్చించినట్లు తెలిపారు. "ప్రభుత్వం చేపడుతున్న ఈ మహత్తర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి. సెప్టెంబరు 29న రామాపురం గ్రామానికి భారీగా తరలివచ్చి 'పల్లె పండుగ 3.0'ను విజయవంతం చేయాలి" అని ఆమె ప్రజలను కోరారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కూటమిలో సమన్వయమే స్థానిక ఎన్నికల్లో విజయానికి కీలకం

కీలక సమావేశం జరిగింది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన నగరంలోని టీడీపీ జోనల్ కార్యాలయంలో ఈ భేటీని నిర్వహించారు.

ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కూటమి పార్టీల శ్రేణుల మధ్య సమన్వయమే విజయానికి అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఎన్నికలు ఎప్పుడు ప్రకటించినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సమన్వయ కమిటీలను మరింత చురుగ్గా మార్చాలని సూచించారు.

స్థానిక సమస్యలు, ప్రజావసరాలపై పూర్తి అవగాహన ఉండి, ప్రజల్లో ఆదరణ కలిగిన అత్యంత అనుకూలమైన అభ్యర్థులను గుర్తించడంపై దృష్టి సారించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. క్షేత్రస్థాయిలోని రాజకీయ పరిణామాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ, అందుకు అనుగుణంగా కార్యాచరణలో మార్పులు చేసుకోవాలని నేతలకు సూచించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకత్వం, కార్యకర్తల మధ్య నిరంతర సమాచార మార్పిడి ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. స్థానిక ఎన్నికల్లో కూటమి ఐక్యతను చాటాలని, సమష్టి కృషితో ఘన విజయం సాధించాలని పల్లా పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లా పార్లమెంట్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి ఎం.ఏ. షరీఫ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, మూడు పార్టీల ముఖ్య నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దేశంలోనే తొలి ఎల్ఎన్‌జీ రైలు.. ప్రారంభించిన అమిత్ షా

హస్తం పార్టీని.. వాస్తవాలు, గణాంకాల ఆధారంగా చర్చకు రావాలని సవాలు చేయాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు."2014లో మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి.. రైల్వే వ్యవస్థలో అనేక కొత్త సదుపాయాలను కల్పించి, దానిని ఆధునికీకరించారు. ప్రత్యేక సరకు రవాణా కారిడార్, రాపిడ్ రైల్ సిస్టమ్, అత్యాధునిక స్టేషన్లకు శ్రీకారం చుట్టారు. హైడ్రోజన్‌తో నడిచే రైలును ప్రారంభించడం ద్వారా.. ప్రపంచంలో ఆ సాంకేతికత కలిగిన నాలుగు దేశాల సరసన భారత్‌ను నిలిపారు. ముంబయి నుంచి వడోదర వరకు మొట్టమొదటి లాంగ్ డబుల్ స్టాక్ కంటైనర్ రైలు ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తయింది. 11 వేల కిలోమీటర్ల రైలు కారిడార్‌ను నాలుగు ట్రాక్‌ల నెట్‌వర్క్‌గా మార్చుతున్నాం" అని అమిత్ షా తెలిపారు.

ఉగ్రవాదాన్ని ఉపేక్షించబోం.. 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ

"2015-16లో రైల్వేలు 293 కోట్ల లీటర్ల డీజిల్‌ను వినియోగించాయి. 2024-25 నాటికి అది 108 కోట్ల లీటర్లకు తగ్గింది. 2030 నాటికి సున్నాకి తగ్గిస్తాం. దీనివల్ల విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుంది. 2010-11లో ఏటా కేవలం 75 కి.మీ. మేర రైల్వే మార్గాల విద్యుదీకరణ జరగగా.. 2023-24 నాటికి ఆ సంఖ్య 7,188 కి.మీ.కి పెరిగింది. 99.6 శాతం రైల్వే నెట్‌వర్క్ విద్యుదీకరణ పూర్తయ్యింది" అని అమిత్ షా వెల్లడించారు. ఇదిలా ఉండగా.. ఈ కొత్త రైలు ఎల్ఎన్‌జీ (లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్), డీజిల్ రెండింటిపై నడుస్తుంది. డీజిల్ వినియోగంలో సుమారు 40 శాతాన్ని ఎల్ఎన్‌జీతో భర్తీ చేస్తుంది. డీజిల్ వినియోగం, ఇంధన ఖర్చులు, ఉద్గారాలను తగ్గించడమే లక్ష్యంగా దీన్ని ప్రవేశపెట్టారు.

ఒకటి కాదు రెండు సార్లు మొజ్తబాపై దాడులు..

ధ్వంసమయ్యింది. కొన్ని గంటల పాటు శ్రమించి మా బలగాలు శిథిలాల నుంచి మొజ్తబాను బయటకు తీశారు. కొన ఊపిరితో ఉన్న ఆయనను మరో సురక్షిత ప్రాంతానికి తరలించి చికిత్స అందించాం. బహిరంగంగా ప్రకటించే వరకు.. ఆయనను తదుపరి సుప్రీంగా ఎన్నుకున్న విషయం కూడా మొజ్తబాకు తెలియదు. తర్వాత దానిని ఆయన అంగీకరించక తప్పలేదు.

ఇరాన్‌కు కొత్త నాయకుడిని ఎన్నుకోవడానికి నియమించిన కమిటీ నేతలను కూడా అమెరికా, ఇజ్రాయెల్ లక్ష్యం చేసుకున్నాయి. వారు తరచూ సమావేశమయ్యే ఖోమ్ సెక్రటేరియట్‌పై దాడి చేశాయి. దీంతో వారిలో 8మంది ప్రాణాలు కోల్పోయారు. మొజ్తబా (వీశీయ్ఱుఎఱ ఖష్ట్రుఎవఅవఱఱ)ను సుప్రీం నేతగా ఎన్నుకోవడానికి రూపొందించిన నివేదికలు, సిఫార్సులు కాలి బూడిదయ్యాయి. అదే సమయంలో ఆయనను సుప్రీంగా ఎన్నుకోవద్దని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. అయినప్పటికీ మొజ్తబానే దేశాన్ని ముందుకు నడిపించగలడని భావించి మా నాయకుడిగా ఎన్నుకున్నాం' అని మొహ్సెన్ హెయ్‌దరీ ఖతార్ టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఉగ్రవాదం ఉన్నంతకాలం.. మా దాడులకు సిద్ధంగా ఉండండి: పాక్‌కు రాజ్‌నాథ్ హెచ్చరిక

ఎంచుకుంటాము. అయినప్పటికీ దేశ ప్రజలకు హాని కలిగించే చర్యలు, ఉగ్ర కార్యకలాపాలను ప్రోత్సహిస్తే ఇక చర్చలకు తావుండదు. భారత ప్రతిస్పందన ఊహించని రీతిలో, నిర్ణయాత్మకంగా ఉంటుంది. ఉరి సెక్టార్ దాడి తర్వాత జరిపిన సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా తర్వాత వైమానిక దాడులు, పహల్గాం దాడుల అనంతరం ఆపరేషన్ సిందూర్.. ఇలా ఉగ్ర చర్యలపై భారత్ తీవ్రంగా స్పందించింది' అని రాజ్‌నాథ్ పేర్కొన్నారు.

లోకేష్ చుట్టూ అల్లుకున్న వైసీపీ వ్యూహం

ఉన్న చోట మరో నీడ కూడా కనిపించదని అంటారు. కానీ లోకేష్ సైతం తండ్రితో సమానంగా రాణిస్తున్నారు. ఇవన్నీ దృష్టిలో ఉంచుకున్నపుడు ఫ్యూచర్ ఆఫ్ టీడీపీ నుంచి ఫ్యూచర్ ఆఫ్ ఏపీగా లోకేష్ తన రాజకీయ ప్రస్థానాన్ని వేగంగా సాగిస్తున్నారు అని అర్థం అవుతోంది. ఈ నేపథ్యంలో లోకేష్ మీద వైసీపీ బాణాలు వేస్తోంది. సహజంగానే విపక్ష రాజకీయం అలాగే ఉంటుంది. కానీ మరింతగా కార్నర్ చేస్తూ వైసీపీ లోకేష్ చుట్టూనే తన వ్యూహాలను అమలు చేయడం మీదనే చర్చ సాగుతోంది.

బీజేపీ తో దూరం :కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది. ఏపీలో కూటమి ఉంది. అక్కడా ఇక్కడా అధికారాన్ని టీడీపీ బీజేపీ పంచుకుంటున్నాయి. మరో వైపు చూస్తే కేంద్ర పెద్దలు లోకేష్ పట్ల సానుకూల వైఖరితో ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ అయితే పలు మార్లు ఏపీ పర్యటనకు వచ్చినపుడు లోకేష్ తో ఎంతో అభిమానంగా ఆదరణతో మాట్లాడడం అంతా చూస్తున్నారు. తన కుటుంబంతో సహా లోకేష్ ప్రధాని నివాసానికి వెళ్ళి కలసి వచ్చారు. ఈ క్రమంలో కేంద్ర బీజేపీ పెద్దల వద్ద లోకేష్ ఇమేజ్ ని తక్కువ చేయాలన్న వ్యూహాలు కూడా ఉన్నాయని అంటున్నారు. అందుకే మెగా డీఎస్సీని వైసీపీ ఎంచుకుంది అని ఊహిస్తున్నారు.

గట్టిగానే పోరాటం :లోకేష్ ఇపుడు బలమైన రాజకీయ నేతగా ఏపీలో వేగంగా ఎదుగుతున్నారు. రైజింగ్ పొలిటీషియన్ అన్నది కూడా ఆయన గురించి అంతా విశ్లేషిస్తున్న నేపథ్యం ఉంది. దాంతో వైసీపీ లోకేష్ ని గట్టిగానే టార్గెట్ చేస్తోంది అని అంటున్నారు. మెగా డీఎస్సీ పోరు ఆగేది కాదని ఆ పార్టీ చెబుతోంది. అవసరం అయితే జాతీయ స్థాయిలో కూడా ఉద్యమిస్తామని అంటోంది. ఇవన్నీ గమనించినపుడు లోకేష్ భావి సీఎం అన్న ట్యాగ్ తో ముందుకు సాగుతున్న జోరుకు బ్రేకులు వేయాలన్నది కూడా వైసీపీ పక్కా వ్యూహంగా ఉంది అని అంటున్నారు. లోకేష్ ని ఇబ్బందుల్లోకి నెడితే ఆ ప్రభావం కూటమి ప్రభుత్వం మీద కూడా పడుతుందని వైసీపీ ఊహిస్తోంది అని అంటున్నారు. ఇక కేంద్ర బీజేపీ పెద్దలకు ఏపీలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని చెప్పడం కూడా మరో ఉద్దేశ్యంగా కనిపిస్తోంది అంటున్నారు. అందుకే సీబీఐ విచారణ కోరడం గవర్నర్ ని కలవడం ఇవన్నీ అని గుర్తు చేస్తున్నారు. అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా దీనిని ప్రజల ముందు పెట్టి రాజకీయ లాభాన్ని అందుకోవాలని వైసీపీ చూస్తోంది అంటున్నారు. మొత్తం మీద వైసీపీ బహుళ విధాల ప్రయోజనాలతోనే లోకేష్ ని టార్గెట్ చేసింది అని అంటున్నారు.

సన్ ఆఫ్ బొత్స... సొంత ఇలాకాలో మెరిసేనా ?

చీపురుపల్లిలోనూ : బొత్స కుటుంబానికి సొంత ఇలాకా చీపురుపల్లి నియోజకవర్గం. ఇక్కడ ఆయన అయిదు సార్లు పోటీ చేస్తే మూడు సార్లు గెలిచారు. గెలిచిన ప్రతీ సారీ మంత్రిగా ఉన్నారు. ఆయనకు అంతగా ఆదరించిన ఈ నియోజకవర్గం అంతటా బొత్స బంధువులు, సన్నిహితులు అతి పెద్ద అనుచరణ గణం కనిపిస్తారు. విభజన తరువాత బొత్స 2014లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసి కూడా 40 వేల పై చిలుకు ఓట్లు సాధించారు అంటే అది ఆయన వ్యక్తిగత బలం అని కూడా చెబుతారు. అయితే ఇదే నియోజకవర్గం మొత్తం మీద పట్టు చిన్న శ్రీనుకు ఉంది. ఆయన బొత్స పరోక్షంలో పూర్తిగా చక్రం తిప్పేవారు. అలా బొత్స కంటే కూడా అందరితో సాన్నిహిత్యం ఆయనకే సొంతం. ఇపుడు ఆ గొలుసు బంధం తెగిపోయింది. గ్యాప్ అయితే పెరిగిపోయింది. అదే బొత్స వర్గీయులలో చింతగా మారింది.

బొత్స తరఫున ఆయన :ఈ నేపథ్యంలో బొత్స తరఫున ఆయన కుమారుడు డాక్టర్ సందీప్ చీపురుపల్లిలో ఎక్కువగా పర్యటిస్తున్నారు. ఒక విధంగా ఆయనకు అనధికారికంగా ఈ నియోజకవర్గం బాధ్యతలు అప్పగించారు అని అంటున్నారు. నిజానికి 2029 ఎన్నికల్లో సందీప్ పోటీ చేస్తారు అన్నది చాలా కాలంగా ఉన్న ప్రచారం. ఎపుడైతే చిన్న శ్రీను వైసీపీని వీడి టీడీపీలో చేరారో బొత్స కూడా తన వ్యూహం మార్చారు. కుమారుడికి బదులుగా తానే బరిలోకి దిగుతాను అని స్పష్టం చేశారు. తాను ఉంటే కనుక రేపటి రోజున చిన్న శ్రీను పోటీ చేసినా తన వైపే మొత్తం అనుచరులు బంధు గణం నిలుస్తారు అన్నది కూడా ఆయన వ్యూహంగా ఉంది అని అంటున్నారు. ఇక బొత్స మరో మాట చెప్పారు, తాను ప్రజలతో పార్టీ జనాలతో మరింతగా సాన్నిహిత్యం నెరుపుతాను అని. అందుకే ఆయన తన కుమారుడు సందీప్ కే బాధ్యతలు అప్పగించారని అంటున్నారు.

రాణించగలరా :ఇప్పటిదాకా ఈ బాధ్యతలను చిన్న శ్రీను చూశారు. ఇటీవలనే బొత్స కుమార్తె అనూష కూడా చీపురుపల్లి నియోజకవర్గంలో పట్టు సాధించే ప్రయత్నం చేస్తూండగానే ఆమెని భీమిలీ వైసీపీ ఇంచార్జిగా చేశారు. దాంతో ఇపుడు డాక్టర్ సందీప్ మొత్తం పార్టీ కార్యక్రమాలను చూడాల్సి ఉంటుందని అంటున్నారు. ఒక వైపు తండ్రి అండ ఉన్నా సలహా సూచనలు ఆయనవి అయినా కూడా రాజకీయాలు చేయడం అంత ఆషామాషీ వ్యవహారం కాదని అంటున్నారు. పైగా అవతల వైపు చిన్న శ్రీను వ్యూహాలు ఎటూ పదును తేరి ఉంటాయని అంటున్నారు. ఏది ఏమైనా ఈ యువ నేతకు మొదట్లోనే కఠిన పరీక్ష సొంత ఇలాకాలోనే ఎదురవుతోంది అని అంటున్నారు. 2029 లో బొత్స పోటీకి తగిన సంపూర్ణమైన సానుకూల వాతావరణం ఉండేలా చూడాల్సిన బృహత్తర బాధ్యత అయితే సందీప్ మీద ఉందని అంటున్నారు.

విద్యార్థుల శాంతియుత ధర్నా హక్కుకు కోర్టుల రక్షణ

ఆయన నేరుగా సంభాషించినట్లు విశ్వవిద్యాలయం తెలిపింది. కాలేజియంలో వ్యక్తమైన భిన్నాభిప్రాయాలను ఎందుకు వెల్లడించటంలేదని సీజేఐని ఓ విద్యార్థి ప్రశ్నించారు. 'వ్యక్తిగత గౌరవానికి ముప్పువాటిల్లే పరిస్థితుల్లో పారదర్శకతకూ పరిమితులు ఉంటాయి. ఒక జడ్జి గురించి కాలేజియంలో ప్రతికూల వ్యాఖ్యలు చేశారని తెలిస్తే ఆ తర్వాత ఎలా పనిచేయగలరు' అని సీజేఐ బదులిచ్చారు. సీజేఐ పర్యటనకు హైదరాబాద్‌లోని నల్సార్ విద్యార్థుల నుంచి వ్యతిరేకత ఎదురైన నేపథ్యంలో పట్నాలో ఆయన పాల్గొనడం విశేషం.

దేశంలో ఉన్న టీనేజర్లలో 20 శాతానికి పైగా మాదకద్రవ్యాల బారినపడే ముప్పును ఎదుర్కొంటున్నారని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వారిని ఆ మార్గంలోకి నెట్టిన విభిన్న పరిస్థితులను గుర్తించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ పిల్లలకు వారి బాల్యాన్ని తిరిగిచ్చే పునరావాస చర్యలు చేపట్టాలని సూచించారు.

ఉద్యోగుల సంక్షేమం పట్ల ప్రభుత్వం పూర్తి సానుకూలం

పంపినట్లు చెప్పారు. కొందరు రాజకీయ లబ్ధికోసం ఉద్యోగులను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. అసాంఘిక శక్తులు చొరబడి దాడులకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు.

లీడర్స్ వాంటెడ్.. రాయలసీమలో జనసేనకు పెద్ద సవాల్

ఉన్న ఇటువంటి సమయంలో ఆ లోటు భర్తీ చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ నాయకత్వం ఆ దిశగా ఆలోచించడం లేదా? లేక జనసేనలో చేరేందుకు నాయకులే ముందుకు రావడం లేదా? అన్న చర్చ ఎక్కువగా జరుగుతోంది. ఇదే సమయంలో జనసేనలో చేరేందుకు చాలా మంది నాయకులు ఆసక్తిగా ఉన్నప్పటికీ ఆ పార్టీ నాయకత్వమే సరైన విధంగా స్పందించడం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.పార్టీలో చేరికలను ప్రోత్సహించేలా అధిష్టానం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసినప్పటికీ కొత్త నేతల రాక మందకొడిగా ఉండటాన్ని పరిశీలకులు ప్రస్తావిస్తున్నారు. విపక్షం నుంచి బొత్స వంటి సీనియర్లు వస్తారన్న ప్రచారాన్ని పట్టించుకోకపోవడం కూడా జనసేన పార్టీ వైఫల్యంగా వ్యాఖ్యానిస్తున్నారు. బొత్స వస్తారన్న ప్రచారంలో నిజం లేకపోయినా, ఆ దిశగా ఆలోచించి ఉంటే బొత్స కుటుంబానికి చెందిన చిన్న శ్రీను పార్టీ మారేందుకు సిద్ధమవుతున్నారనే విషయం ముందే తెలిసివుండేదని, అటువంటి నాయకులను చేర్చుకోవడం ద్వారా రాష్ట్రంలో ఇతర ప్రాంతాలపైనా ప్రభావం చూపే అవకాశం ఉండేదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా ఇతర ప్రాంతాల్లోనూ జనసేన వ్యూహాత్మక వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని అంటున్నారు.

పొత్తులో ఉన్నప్పటికీ పార్టీలో చేరికల విషయంలో టీడీపీ మిత్రపక్షం జనసేన కంటే మెరుగ్గా పావులు కదుపుతోందని అంటున్నారు. దీనికి ఇటీవల ఆ పార్టీలోకి వస్తున్న కేడర్ ఒక ఉదాహరణగా చూపుతున్నారు. అదే సమయంలో జనసేన కూడా చేరికల విషయంలో సానుకూలంగా ఉన్నప్పటికీ అటువంటి ప్రయత్నాలు అన్నీ ఇప్పటికే బలంగా ఉన్న ప్రాంతంలోనే జరుగుతున్నాయని అంటున్నారు. గోదావరి జిల్లాల్లో సంస్థాగతంగా జనసేన బలంగా ఉందని, ఇక్కడ ఆ పార్టీ పెద్దగా ప్రయత్నించకపోయినా కొత్త నేతల చేరికకు వాతావరణం అనుకూలంగా ఉంటుందని అంటున్నారు. ఇటీవల కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు జనసేన తీర్థం పుచ్చుకోవడం ఇందులో భాగమే అంటున్నారు. అదే సమయంలో రాయలసీమ ప్రాంతంలో జనసేన పార్టీ విస్తరణకు అవకాశం ఉన్నప్పటికీ సరైన నాయకత్వం లేక చేరికలు ముందుకు సాగడం లేదని అంటున్నారు.

విపక్షం బలంగా ఉన్న రాయలసీమ ప్రాంతంలో జనసేన విస్తరణకు చాలా అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా ఆ ప్రాంతంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు ఉన్న వ్యక్తిగత ఇమేజ్ అదనపు బలం కావొచ్చునని అంటున్నారు. అయితే ఆ ప్రాంతంలో చేరికలు ప్రోత్సహించేలా జనసేన నుంచి చొరవ ఉండటం లేదని అంటున్నారు. స్థానిక ఎన్నికల సమయంలో పదవుల ఆశతో చాలా మంది జనసేన వైపు చూస్తున్నారని, అయితే అటువంటి వారు తమకు అవసరం లేదన్నట్లు జనసేన అధిష్టానం వ్యవహరించడమే అంతుచిక్కడం లేదని అంటున్నారు. రాజకీయాల్లో ఎప్పుడు ఎలాంటి అవసరం ఉంటుందో అంచనా వేయడం కష్టమని, కానీ జనసేన అధిష్టానం మాత్రం పార్టీలో ఫలానా వారే చేరాలన్న గీత గీసుకుని కూర్చోవడం వల్లే ఇబ్బందులు ఎదుర్కుంటోందని అంటున్నారు.


ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
తెలుగు
ప్రతి వార్త తెలుగు వైపు — తెలుగు దినపత్రిక
28.08.26 సోమవారం

ఒంగోలు చరిత్ర తెలిపేలా
ఘనంగా హెరిటేజ్ వాక్

భారీ ఎత్తున పాల్గొన్న డాక్టర్లు, ఇంజనీర్లు, యువత





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 27)
ఒంగోలు పురపాలక సంఘం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించే వేడుకలలో భాగంగా ఆదివారం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ఆధ్వర్యంలో హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఈ వాక్ లో రాజకీయాలకతీతంగా డాక్టర్లు, ఇంజనీర్లు, ఉద్యోగులు, యువత, విద్యార్థులు, మహిళలు, ప్రజలు వేలాదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ ఒంగోలు 150 సంవత్సరాల చరిత్ర తెలిసేలా వాక్ నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ముగింపు ఉత్సవాలలో భాగంగా ఈనెల 30వ తేదీన నిర్వహించే వేడుకలకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, వైస్ గవర్నర్ ఖమ్మంపాటి





హరిబాబు, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో పాటు రాష్ట్రంలోని పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. అలాగే ఈ సందర్భంగా 80 నుండి 80 జతల ఒంగోలు జాతి గిత్తల ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలను వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ పరిశీలించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం ▶మిగతా 4లో

మార్కాపురం పట్టణంలో శరవేగంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టెంబర్ 27)
మార్కాపురం పట్టణంలో శరవేగంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని 16, 18, 19వ వార్డుల్లో తెలుగుదేశం నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ పర్యటనలో ఆయా వార్డులలోని ప్రజలు గత కొన్ని దశాబ్దాలుగా మెరుగైన రోడ్డు సదుపాయం లేని ప్రాంతాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వెను వెంటనే పలు రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాల నుండి ఈ ప్రాంతాల్లో రోడ్ల దుస్థితి బాగాలేదని వార్డులో పర్యటిస్తున్న గౌరవ శాసనసభ్యుల వారి దృష్టికి రోడ్ల పరిస్థితి తీసుకువెళ్లగా వెనువెంటనే స్పందించి ఈ రోడ్లకు శంకుస్థాపనలు చేయడం సంతోషకరమని ఈ ప్రాంత ప్రజలు వారికి ఎప్పుడు రుణపడి ఉంటామని అన్నారు. ▶5లో

మార్కాపురం జిల్లా కేంద్రంలో సీనియర్ సివిల్ జడ్జి నివాస భవనానికి శంకుస్థాపన

జిల్లా ఆరవ అదనపు న్యాయస్థానం ప్రాంగణంలో
భూమిపూజ నిర్వహించిన హైకోర్టు జడ్జిలు
హైకోర్టు న్యాయమూర్తులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు,
ఆలపాటి గిరిధర్, వై లక్ష్మణరావు చేతుల మీదుగా శంకుస్థాపన
హైకోర్టు జడ్జిలను మర్యాదపూర్వకంగా కలిసిన
జిల్లా కలెక్టర్ విజయ సునీత, జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనా


4



ఉద్యాన హబ్‌లో పర్చూరుకు స్థానం

పర్చూరు, చీరాల రైతాంగానికి అద్భుతమైన అవకాశం...
సీఎం చంద్రబాబును ఒప్పించిన ఎమ్మెల్యే ఏలూరి
హార్టికల్చర్ పట్టభద్రుడు సాంబన్న కృషి ఫలితం
సీఎం చంద్రబాబు మంత్రి అచ్చెన్నలకు ఎమ్మెల్యే ఏలూరి కృతజ్ఞతలు

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, సెప్టెంబర్ 27)
ఒకప్పుడు వర్షం కురిస్తేనే పంట, లేకుంటే కరవు రేఖలు... ఇదీ పర్చూరు నియోజకవర్గ రైతన్న నిత్య చిత్రం. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోంది. రాయలసీమను ప్రపంచస్థాయి ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దే బృహత్తర పథకం 'రాయలసీమ సమగ్ర ఉద్యానవన అభివృద్ధి ప్రణాళిక (ఐహెచ్‌డీపీ)' తొలి దశలోనే పర్చూరు, చీరాల నియోజకవర్గాలకు చోటు దక్కడం రైతాంగంలో కొత్త ఆశలు నింపింది. ఇందుకోసం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నేరుగా సీఎం చంద్రబాబు నాయుడిని కలిసి, తన నియోజకవర్గ రైతుల గోడు వినిపించి, పథకంలో పర్చూరుకు ప్రాధాన్యం దక్కేలా ఒప్పించడం విశేషం. ▶మిగతా 5లో

వైభవంగా ప్రారంభమైన శ్వేత నాట్య అకాడమీ

భరతనాట్య శిక్షణా తరగతులు

పలువురు ఆర్యవైశ్య ప్రముఖులను సత్కరించిన డైరక్టర్ శ్వేత శ్రీనివాస్ కొలిశెట్టి




4

(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 27)
పొదిలి పట్టణంలోని రథం రోడ్డులో గల సాయిబాబా ఆలయంలో జిల్లాలో పలు బ్రాంచిలతో ఎంతో మంది విద్యార్థినులకు గాంధార నాట్యంలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్న (5000 నాట్య ప్రదర్శనలు ఇచ్చి సౌత్ ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ డాక్టరేట్) అందుకున్న శ్వేత నాట్య అకాడమీ డైరక్టర్ కే లక్ష్మీ శ్వేత ఆధ్వర్యంలో పొదిలిలో 8వ బ్రాంచ్‌ను

వన్యప్రాణుల చర్మాల స్మగ్లింగ్ ముఠా గుట్టురట్టు

ముగ్గురు అరెస్ట్.. ఒకరు పరారీ
5 చర్మాలు, 23 పులి గోర్లు స్వాధీనం

(షణ్ముఖ వెలుగు, ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 27)
కడప జిల్లా ప్రొద్దుటూరు ప్రాంతంలో వన్యప్రాణుల చర్మాల స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న ముఠా గుట్టును అటవీశాఖ అధికారులు రట్టు చేశారు. మైదుకూరులోని ఫారెస్ట్ స్పెషల్ టీమ్ నిర్వహించిన దాడుల్లో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేయగా, మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. అధికారుల వివరాల ప్రకారం నిందితుల ▶ 4లో



ఒంగోలు చరిత్ర తెలిపేలా
ఘనంగా హెరిటేజ్ వాక్

చేయాలని కోరారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఒంగోలు సుందరీకరణలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్, ఒంగోలు మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్, కలెక్టర్ రాజాబాబు, మున్సిపల్ కమిషనర్‌ల కృషి ఎంతో ఉందని చెప్పారు. జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు ఒంగోలును నమ్ముకుని ఒంగోలుకు వచ్చి నివాసాలు ఏర్పాటు చేసుకున్నారన్నారు. దామచర్ల చేస్తున్న అభివృద్ధి పై ఉన్న నమ్మకంతోనే ప్రజలు వస్తున్నారని పేర్కొన్నారు. 150 సంవత్సరాల వేల్పులలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చేపట్టిన భారీ ర్యాలీలో వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు.













మార్కాపురం జిల్లా కేంద్రంలో సీనియర్ సివిల్ జడ్జి నివాస భవనానికి శంకుస్థాపన

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 27)


మార్కాపురం జిల్లా కేంద్రంలోని ఆరవ అదనపు జిల్లా న్యాయస్థానం ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జి నివాస భవన నిర్మాణానికి ఆదివారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, ఆలపాటి గిరిధర్, లక్ష్మణరావు శంకుస్థాపన చేశారు.అనంతరం కోర్టు హాల్లో జిల్లాలోని వివిధ న్యాయస్థానాల న్యాయమూర్తులతో హైకోర్టు జడ్జిల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా జడ్జి సత్యానంద్, ఆరవ అదనపు జిల్లా జడ్జి దుర్గా భవాని, పలువురు న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల చర్మాల స్మగ్లింగ్ ముఠా గుట్టురట్టు



నుంచి 5 వన్యప్రాణుల చర్మాలు, 23 పులి గోర్లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న చర్మాలను పరిశీలించగా, వాటిలో ఒక దుప్పి చర్మం మాత్రమే అసలైనదిగా, మిగిలిన పులి చర్మాలు నకిలీవిగా గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ స్మగ్లింగ్ వ్యవహారానికి కడప పట్టణంతో సంబంధాలు ఉన్నట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు తెలిపారు. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం అటవీశాఖ అధికారులు ముమ్మరంగా గాలిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా అటవీశాఖ అధికారి టి రాజశేఖర్ బాబు, ప్రొద్దుటూరు సబ్ డిఎఫ్ఓ సంకేత్ సునీల్ గరుడ్, ఎఫ్ఆర్ఓ హేమాంజలి, నయం అలి, తదితరులు పాల్గొన్నారు.


శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతుకుంట రమేష్ నాయుడి బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి బొమ్మన విజయ్ ఆత్మీయ కలయిక



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 27)

ఎబద్వేల్ నియోజకవర్గంలోని అప్పరాజుపేట గ్రామంలోని 'బొమ్మన వారి గృహానికి' శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతుకుంట రమేష్ నాయుడు విచ్చేశారు. ఈ సందర్భంగా బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి బొమ్మన విజయ్ ఆయనకు సాదర స్వాగతం పలికారు. ఈ కలయికలో భాగంగా పలు ముఖ్యమైన అంశాల పై ఇరువురూ చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధి, యువత సంక్షేమం, శ్రీశైల క్షేత్రానికి విచ్చేసే భక్తుల వసతులు, ఇతర సేవా కార్యక్రమాల గురించి వారి మధ్య చర్చ సాగింది.

వైభవంగా ప్రారంభమైన శ్వేత నాట్య అకాడమీ





శనివారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలి రోజు నాట్య గురువు శ్వేత భరతనాట్యం, కూచిపూడి మధ్య గల తేడా ఏమిటి అనేది శిక్షణకు హాజరైన చిన్నారులకు వారి తల్లిదండ్రులకు వివరంగా తెలియజేశారు. నాట్యం అంటే ఏమిటి? నాట్యం ఎలా పుట్టింది అనే నాట్యం గురించి పూర్తి వివరాలు విద్యార్థినులకు, వారి తల్లిదండ్రులకు వివరించారు. భరతనాట్యం గురించి శ్వేత వివరించిన ఎన్నో విషయాలు తల్లిదండ్రులకు ఎంతో ఆకర్షణగా అనిపించింది. అనంతరం సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కలువా సత్యనారాయణ, సోమిశెట్టి చిరంజీవి, సామి రాజా, షణ్ముఖ వెలుగు దినపత్రిక ఎడిటర్ ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్‌లతో పాటు పొదిలి పట్టణ వనితా క్లబ్ అధ్యక్షురాలు భూమా రాధికలను శ్వేత శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.



ఉద్యాన హబ్‌లో పర్చూరుకు స్థానం

రూ.లక్ష కోట్ల ప్రణాళిక...

రాయలసీమ ముఖచిత్రమే మారుస్తూ : రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాలను ప్రపంచంలోనే అగ్రగామి ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఐహెచ్‌డీపీని రూపొందించింది. ప్రస్తుతం 8.41 లక్షల హెక్టార్లలో ఉన్న ఉద్యాన సాగును 2030 నాటికి 14.41 లక్షల హెక్టార్లకు, 222 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని 435 లక్షల టన్నులకు పెంచాలన్నది లక్ష్యం. ఇందుకోసం రూ.10 వేల కోట్ల ప్రభుత్వ పెట్టుబడితో పాటు ప్రపంచ బ్యాంకు నుంచి రూ.30 వేల కోట్ల సాయంతో మొత్తం రూ.40,352 కోట్లతో నీటిపారుదల, ఉద్యానం, గ్రామీణ రోడ్ల మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. ప్రైవేటు రంగం నుంచి మరో రూ.60 వేల కోట్ల పెట్టుబడితో మొత్తం ప్రాజెక్టు విలువ రూ.లక్ష కోట్లకు చేరనుంది. పది జిల్లాల్లో 303 మండలాల పరిధిలోని 5,869 గ్రామాల్లో 201 క్లస్టర్లుగా దీన్ని మూడేళ్లపాటు దశలవారీగా అమలు చేయనున్నారు. నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లోనే తొలి దశలో 72 క్లస్టర్లను చేపట్టి, తర్వాత సాగునీటి పనులకు అనుగుణంగా క్రమంగా విస్తరించే విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తోంది. ఈ 72 తొలి దశ క్లస్టర్లలో పర్చూరు నియోజకవర్గం భాగమైన మార్టూరు, కారంచేడు క్లస్టర్ లు కూడా ఉండటం విశేషం.

సీఎంతో నిరంతర ఎమ్మెల్యే సంప్రదింపులు ...

పర్చూరు నియోజకవర్గంలో సాగు చేస్తున్న ఉద్యాన పంటలకు నీటి భద్రత, మార్కెట్ సదుపాయాలు ఎంతో అవసరమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మొదటి నుంచి గట్టిగా వాదిస్తూ వచ్చారు. ఐహెచ్‌డీపీ ప్రణాళిక రూపకల్పన సమయంలోనే సీఎం చంద్రబాబు నాయుడిని స్వయంగా కలిసి, పర్చూరు రైతుల సమస్యలను, ప్రాంత ఉద్యాన సామర్థ్యాన్ని వివరించి, మార్టూరు, కారంచేడు క్లస్టర్‌ను తొలి దశలోనే చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఆయన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న సీఎం చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు లు పర్చూరు నియోజకవర్గాన్ని మొదటి దశ జాబితాలో చేర్చేందుకు అంగీకరించారు.

పర్చూరు నియోజకవర్గ క్లస్టర్లు...ఇలా

పర్చూరు నియోజకవర్గాన్ని హార్టికల్చర్ హబ్ లో మొదటి దశలో చేర్చారు. నియోజకవర్గాన్ని రెండు క్లస్టర్లుగా విభజించారు. ఒకటి మార్టూరు క్లస్టర్ , రెండు కారంచేడు క్లస్టర్ లు ఉన్నాయి..దీంతో ఆటూరు పరిధిలో మార్టూరు, పర్చూరు, యద్దనపూడి, చీరాల, వేటపాలెం, చిన్నగంజాం మండలాలు, కారంచెడు పరిధిలో కారంచేడు, ఇంకొల్లు ఉన్నాయి.....ఆయా ప్రాంతాల రైతులకు తక్షణ ప్రయోజనం చేకూరనుంది.

ఇప్పటికే వైవిధ్యభరిత ఉద్యానం... మరింత ముందడుగుకు సిద్ధం

పర్చూరు నియోజకవర్గంలో రైతులు ఇప్పటికే ఆయిల్‌పామ్, మిరప, కూరగాయలు, మామిడి వంటి ఉద్యాన పంటలను విస్తృతంగా సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐహెచ్‌డీపీ తొలి దశలో చోటు దక్కడంతో, ఇప్పటికే ఉన్న ఈ పంటలకు శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు, సూక్ష్మసేద్యం, ఫర్టిగేషన్ వ్యవస్థలు అందించి ఉత్పాదకతను పెంచేందుకు మార్గం సుగమమైంది. వాతావరణ మార్పులను తట్టుకునే హైబ్రిడ్ రకాల ప్రవేశపెట్టడం, పాత తోటల్లో ఉత్పాదకత మెరుగు, గుడ్ అగ్రికల్చరల్ ప్రాక్టీసెస్ (జీఏపీ) ధ్రువీకరణ, కోత అనంతర మౌలిక సదుపాయాలు, మార్కెట్ లింకేజీలు వంటివి ఈ దశలో చేపట్టనున్నారు. దీనివల్ల ఆయిల్‌పామ్, మిరప రైతులకు మెరుగైన ధర, మామిడి, కూరగాయల రైతులకు నాణ్యమైన నారు, నీటి భద్రత అందుబాటులోకి రానున్నాయి.

హార్టికల్చర్ పరిజ్ఞానం.. పర్చూరుకు వరం

రైతుగా అనుభవం.. ఉద్యానవన శాస్త్రంలో పట్టభద్రుడు.. పంటలపై సుదీర్ఘ అధ్యయనం.. ఈ నేపథ్యం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు ఉద్యానవన రంగంపై ప్రత్యేక అవగాహనను అందించింది. హార్టికల్చర్ రంగంలో ఉన్న అవకాశాలను గుర్తించిన ఆయన.. నియోజకవర్గ రైతుల అవసరాలు, స్థానిక పరిస్థితులను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. మూడో దశలో ఉన్న పర్చూరు నియోజకవర్గాన్ని తొలి దశలోనే ఎంపిక చేసేలా నిరంతరం ప్రయత్నించారు. రైతుల ప్రయోజనాల కోసం తన పరిజ్ఞానం, అనుభవాన్ని ఉపయోగించుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

రైతుల్లో సంతోషమే లక్ష్యం

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

"నా నియోజకవర్గంలోని ప్రతి రైతుకూ ఈ పథకం ప్రయోజనం చేరాలన్నదే నా లక్ష్యం. సీఎం చంద్రబాబు ముందు పర్చూరు రైతుల సమస్యలను ప్రత్యేకంగా ప్రస్తావించి, మార్టూరు క్లస్టర్‌ను తొలి దశలో చేర్చేలా చేశాం. ఆయిల్‌పామ్, మిరప, మామిడి, కూరగాయలు సాగు చేస్తున్న మా రైతులకు సూక్ష్మసేద్య సదుపాయాలు, మెరుగైన మార్కెట్ లభించేలా చర్యలు తీసుకుంటాం" అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి అచ్చెన్నాయుడు లకు ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అక్టోబరు 2న సీఎం చేతుల మీదుగా ప్రారంభం

మదనపల్లెలో అక్టోబరు 2న సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఐహెచ్‌డీపీ ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లాలోని 10 క్లస్టర్ల నుంచి రైతులను ఆర్టీసీ బస్సుల్లో తరలించనుండగా, మార్టూరు, కారంచేడుల క్లస్టర్ నుంచి కూడా పర్చూరు రైతులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారథ్యంలో ఆర్టికల్చర్ అధికారి హనుమంత్ నాయక్, రైతులు హాజరు కానున్నారు. ఈ క్లస్టర్ పరిధిలో రైతు సేవ కేంద్రాల్లో లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని వీక్షించనున్నారు.

జిల్లా స్థాయిలో తృతీయ బహుమతి సాధించిన పొదిలి ఆల్ఫా విద్యార్థులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 27)

జిల్లా స్థాయిలో కనిగిరిలో ఆదివారం నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో జిల్లా స్థాయిలో తమ పాఠశాల విద్యార్థులు తృతీయ బహుమతి సాధించారని వారికి పాఠశాల ప్రిన్స్‌పాల్ వేల్పుల వెంకట్ విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ అద్భుత విజయంతో పాఠశాలకు గర్వకారణంగా నిలిచిన విద్యార్థులకు, వారిని ప్రోత్సహించి తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇలాంటి మరెన్నో విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.

పొదిలి వ్యాయమ ఉపాధ్యాయరాలు (పీడీ) డోరతీ షకీలాను వరించిన విద్యారత్న పురస్కారం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 27)

ఒంగోలులోని శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవాలయ ప్రాంగణంలోని మిని ఫంక్షన్ హాల్లో ఆదివారం యంవిఆర్ కల్చరల్ అకాడమీ హైదరాబాద్ వారు నిర్వహించిన కూచిపూడి నాట్య సమ్మేళనంలో పొదిలి జెడ్‌పిహెచ్ స్కూల్ చిన్నారి పల్లవిని కూచిపూడి నాట్యంలో ప్రోత్సహించి కళావేదికలో పాల్గొని తన కూచిపూడి నాట్యంతో ప్రేక్షకులను మంత్రముగ్దులను చేసేలా తీర్చిదిద్దిన డోరతీ షకీలా ఒక వ్యాయమ ఉపాధ్యాయురాలిగా అటు క్రీడలలో, ఇటు కళా రంగంలో అద్భుతంగా రానిస్తూ కళా రంగంలో చేస్తున్న సేవలను గుర్తించి అకాడమీ వారు డోరతీ షకీలా కు 'విద్యారత్న' పురస్కారాన్ని జిల్లా విద్యాశాఖాధికారి సామా సుబ్బారావు చేతుల మీదుగా పురస్కారాన్ని, సర్టిఫికెట్‌తో పాటు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ వ్యవస్థాపకులు బుచ్చేశ్వరరావు, సిద్దాంబి, తదితరులు పాల్గొని కూచిపూడి నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులను ఘనంగా సన్మానించారు.

వాల్మీకి వృద్ధాశ్రయం నందు వృద్ధుల మహోత్సవం



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టంబర్ 27)

చిన్నగంజాం మండలం చుండి బజారు వాల్మీకి వృద్ధాశ్రయం నందు వృద్ధుల మహోత్సవం సందర్భంగా రాష్ట్ర వృద్ధుల, దివ్యాంగుల, ట్రాన్స్ జెండర్స్ సంక్షేమ శాఖ ఆదేశానుసారం స్కూల్స్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఉమెన్స్ అండ్ చైల్డ్స్ డెవలప్మెంట్ శాఖ సహకారంతో స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు, సత్యం హై స్కూల్ విద్యార్థులు తమ ఆటపాటలు, కథానికల ద్వారా వృద్ధులను ఎంతో సంతోషపరిచారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సోమయ్య, యోగా ట్రైనర్ టి స్వాములు, నర్స్ షేక్ మస్తాన్ బి, వై సుప్రియ, హెల్పర్ ఇంద్రాణి, చౌకీదార్ ఈ గోవింద్ స్వామి, సోషల్ వర్కర్ షేక్ రిగాన, వృద్ధులు పాల్గొన్నారు.

మార్కాపురం పట్టణంలో శరవేగంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తాం



ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ హెచ్ఏఎం నిధులు మార్కాపురం పట్టణానికి రూ.35 కోట్లు కేటాయించడం సంతోషదాయకమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరి నారాయణకి ఈ సందర్భంగా పట్టణ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. మార్కాపురం పట్టణంలో రూ.35 కోట్లతో సుమారు 175 రోడ్లను గుర్తించామని, త్వరలోనే వీటిని పూర్తి చేసి మార్కాపురం పట్టణంలో ప్రజలకు మెరుగైన రవాణా వ్యవస్థను రూపొందిస్తామని జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ ప్రార్థనలో పాల్గొన్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం జిల్లా ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాహ్ ను ప్రార్థించారు. ఈ పర్యటనలో పట్టణ తెలుగుదేశం నాయకులు, తెలుగుదేశం నాయకులు, స్థానిక వార్డు ప్రజలు పాల్గొన్నారు.





యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్పెషల్ టెట్ క్లాసులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 27)

యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ టెట్ క్లాస్‌లను ఒంగోలు యూటీఎఫ్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ హై తెలియజేశారు. ఉపాధ్యాయులకు స్పెషల్ టెట్ ఇంగ్లీష్ క్లాస్‌లను యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు అధికారికంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ స్పెషల్ టెన్త్ క్లాస్‌లను ఇన్సర్వీస్ ఉపాధ్యాయులు అందరూ ఉపయోగించుకుని అందరు పాస్ కావాలని అదేవిధంగా ఎస్సీఈఆర్టీ మెటీరియల్‌ను అందరూ చదివి ఉత్తీర్ణత కావాలని కోరారు. రాష్ట్ర సంఘం గతంలో టెట్ మెటీరియల్, మోడల్ బిట్ బ్యాంకు తయారు చేసి అందించడం ద్వారా సుమారు 20 వేల మంది ఉపాధ్యాయులు పాస్ కావడం జరిగిందన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్ రవి మాట్లాడుతూ యుటిఎఫ్ రాష్ట్ర సంఘం జాతీయ, రాష్ట్ర స్థాయిలో అనేక చేసిన పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం ఇన్స్ సర్వీస్ ఉపాధ్యాయులకు స్పెషల్ టెట్ నిర్వహిస్తుందని, అదే విధంగా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఆర్థిక అంశాలతో పాటు జేఏసీ ఆధ్వర్యంలో డిఏలను, అడిషనల్ క్వాంటం పెన్షన్ సాధించుకున్నామని పిఆర్సి కమిషన్ను తక్షణమే వెయ్యాలని ప్రభుత్వానికి కోరినారు పై కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కిలారి వెంకటేశ్వర్లు, అబ్దుల్ హై, వై వెంకట్రావు, జి ఉమామహేశ్వరి, ఎన్ చిన్నస్వామి, తదితరులు పాల్గొన్నారు.





వైసీపీ అరాచకాన్ని క్షమించను ఎమ్మెల్యే జూలకంటి ప్రజల ఆకాంక్ష నెరవేర్చేలా సమగ్రాభివృద్ధి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 27)

నియోజకవర్గంలో వైసిపి అరాచకాన్ని క్షమించేదే లేదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తేల్చి చెప్పారు. ఆదివారం మండల పరిధిలోని ఎంఎస్ఎంఈ పార్క్ వద్ద జల్ జీవన్ మిషన్ నిధులతో రాయవరం జంక్షన్ నుంచి కారంపూడి వరకు నిర్మిస్తున్న పల్నాడు గ్రిడ్ వాటర్ పైప్ లైన్ పనులకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలతో శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షను నెరవేర్చేలా నియోజకవర్గంలో సమగ్రాభివృద్ధి జరుగుతుందని వివరించారు. రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి పనులు, అందిస్తున్న సంక్షేమ పథకాలు, తీసుకొస్తున్న పెట్టుబడులను చూసి స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ ఓటు అరాచకానికా? అభివృద్ధికా?అని ప్రజలను అడిగితే కూటమి పార్టీలకే తమ మద్దతు అంటూ ఎప్పుడో నిర్ణయించుకున్నారని చెప్పుకొచ్చారు. జల్ జీవన్ మిషన్ తో నియోజకవర్గ వ్యాప్తంగా మంచినీరు, వరికపూడిశెల నిర్మాణంతో రైతులందరికీ సాగునీరు కచ్చితంగా అందిస్తామని భీమా వ్యక్తం చేశారు. రూ. 36 వేల కోట్లతో 36 ప్రాధాన్యత సాగునీటి ప్రాజెక్టుల జాబితాలో వరికపూడిశెల ప్రాజెక్టుకు చోటు లభించడం గర్వంగా ఉందన్నారు. వచ్చే ఏడాది నాటికి నియోజకవర్గంలో సాగు,తాగు నీరు పుష్కలంగా అందుతుందని జోస్యం చెప్పారు. అలానే మాచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఘన వ్యర్థాల నిర్వహణకు సమర్థవంతమైన చర్యలు చేపడుతున్నావని పేర్కొన్నారు. పట్టణ విద్యుత్ దీపాల నిర్వహణ బాధ్యతలను పిపి మోడ్‌లో ప్రైవేట్ సంస్థలకు ఇస్తున్నామని, ఇక పై నిరాటంక విద్యుత్ సరఫరా నిర్వహణ జరుగుతుందన్నారు. జోడెద్దుల్లా అభివృద్ధి, సంక్షేమం రాష్ట్రంలో పరుగులు పెడుతుంటే, అది చూస్తున్న జగన్‌రెడ్డికి జ్వరం భయం పట్టుకుందని విమర్శించారు. మెగా డీఎస్సీ పై బురద రాజకీయాలు చేస్తూ, ఉపాధ్యాయులను అవమానిస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలో అభివృద్ధి అంటే నాయకుడి అభివృద్ధి కాదని, ప్రాంతాల అభివృద్ధి చెందితేనే ప్రగతి సాధ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కజ్జం సైదయ్య, కొమెర దుర్గారావు, కూనిశెట్టి వెంకటేశ్వర్లు, కూనిశెట్టి రామకృష్ణ, వజ్రం నాయక్, బృంగ శ్రీను, వేణు, తదితరులు పాల్గొన్నారు.





కనిగిరిలో ఘనంగా ప్రముఖ న్యాయవాది షేక్ ఇర్షాద్ అహ్మద్ వివాహ రిసెప్షన్ వేడుకలు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టంబర్ 27)

కనిగిరి పట్టణంలో టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ జంషీర్, మాజీ ఎంపీటీసీ షేక్ గౌసియాల కుమారుడు, ప్రముఖ న్యాయవాది షేక్ ఇర్షాద్ అహ్మద్ వివాహ రిసెప్షన్ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక కందుకూరు రోడ్డులోని ఎంబిఆర్ ఫంక్షన్ హాల్ వేదికగా నిర్వహించిన ఈ వేడుకకు రాజకీయ, సామాజిక వర్గాల ప్రముఖులు పెద్ద సంఖ్యలో విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి, కనిగిరి, గిద్దలూరు శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి విచ్చేశారు. వీరితో పాటు టిడిపి ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, మాజీ ఎమ్మెల్యే ముక్కు కాశిరెడ్డి తదితరులు హాజరై ఇర్షాద్ అహ్మద్ దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు హఠాన్ ఆయూబ్, హఠాన్ అయూమిన్, డాక్టర్ షేక్ సబీనా, పఠాన్ సత్తాజ్, ముల్లా సాజిద్, ముల్లా ఫర్హాన, షేక్ ఇఫ్రాన్ అహ్మద్, సల్మా సుల్తానా, షేక్ రెహమాన్, ముల్లా హసన్ వలి, ముల్లా సలీమా,ఇరు కుటుంబాల బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హాజరైన రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి, ఎమ్మెల్యేలు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, యర్రగొండపాలెం ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు నూతన దంపతులను ఆశీర్వదించిన రాజకీయ ప్రముఖులు











ఘనంగా తోట సుధాకర్ ప్రసాద్ వర్ధంతి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 27)

తోట సుధాకర్ ప్రసాద్ 25వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఒంగోలు రెవిన్యూ అసోసియేషన్ భవనం నందు ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా శాఖ తరపున సుధాకర్ ప్రసాద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ రామచంద్రని వాసుదేవరావు, జిల్లా కోశాధికారి ఊతకోలు శ్రీనివాసరావు, కలెక్టరేట్ అధ్యక్షులు బి సత్యసాయి శ్రీనివాస్, ఎన్‌వి బి రాజేష్, ఒంగోలు డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు, రాము, రాజు, ప్రశాంత్ నాయుడు, రాజేష్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘ అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్‌రెడ్డి, రిటైర్డ్ ఎంప్లాయిస్ కేఎల్ నరసింహారావు, శెట్టి గోపి, పేరయ్య, కోటేశ్వరావు, శాస్త్రి, తోటకూర ప్రభాకర్, రవి, ఆంజనేయులు, నీలకంఠేశ్వరరావు, శివకుమార్, పేరయ్య, కందుకూరు డివిజన్ అధ్యక్షులు విజయభాస్కర్, నారాయణరెడ్డి, వీఆర్వో, వీఆర్ఏ సంఘ నాయకులు, పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా ప్రకాశం జిల్లా ఒంగోలు రెవెన్యూ భవన్ నందు వారి విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది. వారి 25వ వర్ధంతి సందర్భంగా వారికి ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా శాఖ తరపున వారికి ఘన నివాళులు అర్పించారు.

పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు ఎమ్మెల్యే జూలకంటి





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 27)

మాచర్ల పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు చేపట్టనున్నమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. ఆదివారం పట్టణ పరిధిలోని 11, 12, 13, 14వ వార్డుల నందు సుడిగాలి పర్యటన చేశారు. రోప్ లైన్, ఎస్సి, చెంచు,గౌడ, ఎర్రగడ్డ, విశ్వబ్రాహ్మణ కాలనీలలో పర్యటించి, స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వార్డుల నందు చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. విశ్వబ్రాహ్మణ ఖాళీలు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన గన్నోజు శంకరాచారి, బాలకృష్ణ చారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కజ్జం సైదయ్య, మద్దిగపు చిన వెంకటరామిరెడ్డి, యెనుముల కేశవరెడ్డి, కొమెర దుర్గారావు, కంభంపాటి అనిల్ కుమార్, శశిరెడ్డి, షేక్ జానీ, చెన్నకేశవులు,భవాని శంకర్, జంధ్యాల సత్యనారాయణ, వేముల గంగమ్మ, శంకర్ నాయక్, మల్లెల శివ శంకర్, డేవిడ్ చెన్నయ్య, గడ్డం అంజి, తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com

పల్లెల్లో అభివృద్ధి వెలుగులు
పల్లె పండుగ 3.0తో రూ.11,085 కోట్లతో పనులు
29న ఉదయగిరిలో శ్రీకారం

గ్రామీణ మౌలిక వసతులకు కొత్త ఊపు
పామూరు సభలో ఎమ్మెల్యే ఏలూరి



(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టంబర్ 27)

పల్లె పండుగ – 3.0తో గ్రామాల్లో అభివృద్ధి పనులకు మరింత ఊపునిచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పల్లె పండుగ – 3.0 ఉదయగిరి అబ్జర్వర్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. రూ.11,085 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో భారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ నెల 29న నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం రామాపురంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్ చేతుల మీదుగా పల్లె పండుగ – 3.0 పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు పేర్కొన్నారు. పామూరులోని పువ్వాడి ఫంక్షన్‌హాల్‌లో కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఏలూరి మాట్లాడారు. గ్రామాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులు, 29న జరిగే కార్యక్రమానికి జనసమీకరణ, రవాణా, భోజన సదుపాయాలపై నాయకులతో చర్చించారు. పల్లె పండుగ – 3.0లో భాగంగా రూ.2,700 కోట్లతో 6 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, రూ.7,550 కోట్లతో 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్లు నిర్మించనున్నట్లు ఏలూరి తెలిపారు. పాడి రైతులకు అండగా రూ.300 కోట్లతో 22 వేల మినీ గోకులాల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రూ.225 కోట్లతో 50 వేల ఎకరాల్లో తోటల పెంపకానికి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రూ.110 కోట్లతో వెయ్యి కిలోమీటర్ల మేర మ్యాజిక్ డ్రెయిన్లు, రూ.200 కోట్లతో బస్ షెల్టర్లు, గ్రామ పంచాయతీ భవనాలు, రచ్చబండలు తదితర పనులు చేపట్టనున్నట్లు ఏలూరి వివరించారు. కేంద్ర వాటాగా రూ.5,391 కోట్లు, రాష్ట్ర వాటాగా రూ.5,694 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. వీబీజీరామ్‌జీ కింద రూ.1,750 కోట్లు, గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కింద రూ.3,800 కోట్లు, నాబార్డ్, సాస్కీ, తదితర నిధుల ద్వారా మరో రూ.2 వేల కోట్లతో పనులు చేపట్టనున్నట్లు చెప్పారు.

పల్లె పండుగతో మారుతున్న గ్రామాల రూపురేఖలు

పల్లె పండుగ–1.0లో 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 22,514 పశువుల షెడ్లు, 21 వేల వ్యవసాయ పంట కుంటలు, 64 వేల ఎకరాల్లో ఉద్యాన పంటల పెంపకం చేపట్టినట్లు ఏలూరి తెలిపారు. పల్లె పండుగ–2.0లో 2,500 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 8,300 కిలోమీటర్ల బీటీ రోడ్లు, 15,750 పశువుల షెడ్లు, 15,500 పశువుల నీటి తొట్టెలు, 86 వేల వ్యవసాయ కుంటలు, 82 వేల వ్యక్తిగత సోక్ పిట్లు, 32 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించినట్లు వివరించారు. ఇప్పుడు పల్లె పండుగ–3.0తో గ్రామాల్లో మరింత పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఏలూరి చెప్పారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.

భారీగా తరలిరావాలి.. ఎమ్మెల్యే ఏలూరి

29న రామాపురంలో జరిగే పల్లె పండుగ–3.0 ప్రారంభ కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో ప్రజలు తరలిరావాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి జనసమీకరణను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జోనల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ దీదా రవిచంద్ర, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, కార్పొరేషన్ చైర్మన్ కె కె చౌదరి, నియోజకవర్గ పరిశీలకులు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

57 మంది లబ్ధిదారులకు రూ.52.56 లక్షల సీఎం సహాయ నిధి

మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చేతుల మీదుగా చెక్కుల పంపిణీ



(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టంబర్ 27)

నియోజకవర్గ పరిధిలోని 57 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.52,56,883 ఆర్థిక సహాయాన్ని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అందజేశారు. ప్రొద్దుటూరులోని ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు. వైద్య చికిత్సల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన మొత్తాన్ని ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం సహాయ నిధి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో విద్యార్థి దశ నుంచే నైతిక విలువలు అలవర్చుకోవాలి

అవోపా అధ్యక్షులు లక్ష్మణరావు

250 మంది విద్యార్థులకు 'మంచి మాటలు' పాంప్లెట్ల పంపిణీ



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టంబర్ 27)

విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే నైతిక విలువలైన దేశభక్తి, మానవతా విలువలు, మంచి నడవడిక, సత్ప్రవర్తనలు కలిగియున్నప్పుడే ఉత్తమ పౌరులుగా ఎదగగలరని అవోపా అధ్యక్షులు లక్ష్మణరావు పేర్కొన్నారు. మండలంలోని లింగారెడ్డి కాలనీలో గల మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ మౌలిలి సేకరించి రూపొందించిన 'మంచి మాటలు' పాంప్లేట్లను అవోపా అధ్యక్షులు లక్ష్మణరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే మంచి ఆలోచనలు, విలువలు పెంపొందించేందుకు ఈ పాంప్లెట్లు ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి తోట నరసింహులు సహకారంతో షేక్ మౌలాలి రూపొందించిన 'మంచి మాటలు' పాంప్లెట్లను 250 మంది విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు పాంప్లెట్లలోని మంచి మాటలను చదివి, వాటిని తమ జీవితంలో ఆచరించాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులతో సమీక్షించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టంబర్ 27)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదివారం పట్టణంలోని జవహర్ నగర్‌లో గల ఆయన స్వగృహంలో అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ హబ్ ద్వారా ఈ ప్రాంత రైతులకు చేకూరే ప్రయోజనాలు, ఉద్యాన వన పంటలకు గిట్టుబాటు ధరలు, ఉద్యానవన పంటలకు మార్కెటింగ్ సదుపాయం, పంట ఉత్పత్తులను నిలవ చేయడానికి శీతల గిడ్డంగులు, రైతులకు ఉపయోగపడే ఇతర పథకాల గురించి క్షుణ్ణంగా చర్చించారు. వీటిని రైతులకు తెలిసే విధంగా ప్రచారం చేయాలని హార్టికల్చర్, అగ్రికల్చర్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల పొట్టకొట్టి సోషల్ మీడియా ప్రచారానికి ప్రజాధనం తగలేస్తారా?

తక్షణమే నిరుద్యోగ భృతికి నిధులు విడుదల చేయాలి

డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని డిమాండ్



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టంబర్ 27)

రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది మంది నిరుద్యోగ నిరుద్యోగ యువతీ యువకులకు ఎన్నికలలో యువతకు ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించడానికి ఖజానాలో నిధులు లేవని చేతులెత్తేస్తున్న కూటమి ప్రభుత్వం, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను మేపడానికి, ప్రభుత్వ, పార్టీ ప్రచారానికి మాత్రం ప్రజాధనాన్ని నీళ్లలా ఎలా ఖర్చు చేస్తోందని డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగుల ఆకలి కేకలు పట్టవు కానీ, సోషల్ మీడియాలో డబ్బా కొట్టుకోవడానికి కోట్ల రూపాయలు వెచ్చిస్తారా చంద్రబాబు అంటూ ఘాటుగా నిలదీశారు. ఆదివారం ఉదయం బద్వేల్ పట్టణంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్‌కే ఆదిల్‌లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరుద్యోగ, యువజన వ్యతిరేక విధానాల పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. యువత ఓట్లతో గద్దెనెక్కి ఇప్పుడు ఇచ్చిన హామీలను విస్మరించడం దారుణం అన్నారు. ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే ప్రతి నిరుద్యోగికి నెలకు రూ. 3,000 నిరుద్యోగ భృతి ఇస్తామని, ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి లక్షలాది ఉద్యోగాలు భర్తీ చేస్తామని 'సూపర్ సిక్స్' పేరుతో ఊదరగొట్టిన చంద్రబాబు నాయుడు, అధికారంలోకి రాగానే ఆ హామీలను అటకెక్కించారని మండిపడ్డారు. యువత చదువులు పూర్తి చేసుకుని ఉపాధి లేక తీవ్ర మానసిక క్షోభ అనుభవిస్తుంటే, వారికి నెలకు రూ.3,000 ఇవ్వడానికి బడ్జెట్ సాకులు చెబుతున్న ప్రభుత్వం తమ వ్యక్తిగత ఇమేజ్ పెంచుకోవడానికి, రీల్స్ చేసే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు రూ.లక్షలు, కోట్లు గుమ్మరించడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. ప్రజల పన్నుల రూపంలో సమకూరిన ప్రజాధనాన్ని నిరుద్యోగుల సంక్షేమానికి వాడాల్సింది పోయి, ప్రభుత్వ ప్రచార కార్యక్రమాలకు, పీఆర్ ఏజెన్సీలకు కట్టబెట్టడం తీవ్రమైన విశ్వాసఘాతుకమని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీ, గ్రూప్స్, పోలీస్ రిక్రూట్‌మెంట్ల కోసం ఏళ్ల తరబడి కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరుగుతూ అప్పులపాలవుతున్న యువత జీవితాలతో ఆటలాడటం ఇకనైనా మానుకోవాలని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి అర్హులైన ప్రతి నిరుద్యోగికి తక్షణమే రూ.3,000 చొప్పున నిరుద్యోగ భృతిని విడుదల చేయాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ భర్తీ చేసేలా సమగ్ర జాబ్ క్యాలెండర్‌ను తక్షణమే ప్రకటించాలని, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు ప్రజాధనాన్ని దోచిపెట్టే అనాలోచిత విధానాలకు తక్షణమే స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే నిరుద్యోగ యువతను ఏకం చేసి పోరుబాట పడతామని హెచ్చరించారు. ఉద్యోగాల కోసం రోడ్డెక్కిన యువత ఆగ్రహానికి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని స్పష్టం చేశారు.

డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి ఆర్‌టీసీ డిపోలో నషా ముక్త్ యువ భారత్ అవగాహన కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టంబర్ 27)

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు సూచించారు. నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్‌లో భాగంగా 100 ఆదివారాల కార్యక్రమంలో 8వ ఆదివారం కనిగిరి పట్టణంలోని ఆర్‌టీసీ డిపోలో న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంద్రు రమేష్ బాబు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత ఆరోగ్యం, విద్య, ఉద్యోగం, కుటుంబ జీవితం తీవ్రంగా ప్రభావితమవుతాయని తెలిపారు. డ్రగ్స్‌కు అలవాటు పడకుండా యువత సానుకూల ఆలోచనలు, క్రీడలు, విద్య, సామాజిక సేవ వంటి కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం ప్రయాణికులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, వాటికి దూరంగా ఉండాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రయాణికులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ
ఆపరేషన్ త్రిశూల్ కార్యక్రమాన్ని
జిల్లాలో విజయవంతంగా నిర్వహిస్తున్నాం

రౌడీషీటర్లు, పాత నేరస్థుల పై నిరంతర నిఘా
ఎస్పీ బి ఉమామహేశ్వర్







(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టంబర్ 27)
డ్రగ్స్, మహిళలపై నేరాలు, రోడ్డు ప్రమాదాలను జిల్లాలో సమూలంగా అరికట్టడానికి 'ఆపరేషన్ త్రిశూల్' కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ తెలిపారు. వార్షిక తనిఖీలో భాగంగా ఆదివారం జిల్లా ఎస్పీ చిన్నగంజాం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం, తనిఖీలో భాగంగా స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్, రైటర్ రూమ్, స్టోర్ రూమ్, కంప్యూటర్ విభాగం, లాకప్ రూమ్‌లతో పాటు వివిధ నేరాల్లో సీజ్ చేసిన వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను సక్రమంగా భద్రపరచాలని ఆదేశించారు. అనంతరం రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీట్లను పరిశీలించి, వారి పాత నేరాల వివరాలు, ప్రస్తుత జీవన విధానం గురించి ఆరా తీశారు. రౌడీషీటర్లు, చెడు నడత కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కంప్యూటర్ ఆపరేటర్ ద్వారా సీసీటీఎన్ఎస్ అప్లికేషన్‌ను ఓపెన్ చేయించి, కేసుల నమోదు విధానాన్ని, సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని స్వయంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలని ఆదేశించారు. వివిధ క్రైమ్ రికార్డులు, కేసు ఫైళ్లను పరిశీలించి, స్టేషన్ పరిధిలో ఎక్కువగా జరుగుతున్న నేరాల గురించి, వాటిని అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా నాయకత్వంలో బాపట్ల జిల్లాలో 'ఆపరేషన్ త్రిశూల్' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా గంజాయి, డ్రగ్స్ నిర్మూలన, మహిళల పై దాడుల నివారణ, రహదారి భద్రతే లక్ష్యంగా ప్రత్యేక దృష్టి సారించామన్నారు. దీని పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా వ్యాప్తంగా 'శిరోరక్ష ప్రాణరక్ష' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం ద్విచక్ర వాహనాల పై ప్రయాణించే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రయాణించేలా చేయడమేనన్నారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరిగే ప్రమాదాలు, వాటి కారణంగా కుటుంబాలకు కలిగే నష్టాల గురించి స్టేషన్ల వారీగా పోలీసు అధికారులు ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారన్నారు. జిల్లాలో తీసుకుంటున్న చర్యల వల్ల గత సంవత్సరంతో పోలిస్తే రోడ్డు ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాల వల్ల సంభవించే మరణాలు దాదాపుగా 22 శాతం వరకు తగ్గాయని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాల్సిందిగా ఇప్పటికే అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల డీఎస్పీ ఎండి మోయిన్, ఇంకొల్లు సీఐ ఎం రామానాయక్, ఎస్‌బీ సీఐ జి నారాయణ, చిన్నగంజాం ఎస్ఐ ఎస్ రమేష్, ఇంకొల్లు ఎస్ఐ సురేష్, చిన్నగంజాం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనకు తరలిరండి





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టంబర్ 27)
ఈ నెల 29వ తేదీన ఉదయగిరి నియోజకవర్గంలో జరగబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనకు ఉలవపాడు మండలం నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. ఉలవపాడులో ఆదివారం సాయంత్రం టిడిపి శ్రేణులతో ఎమ్మెల్యే నాగేశ్వరరావు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరావు మాట్లాడుతూ పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి సహా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ హాజరవుతున్నారని చెప్పారు. ఉలవపాడు మండలానికి 15 ఆర్టీసీ బస్సులు కేటాయించామని, అన్ని గ్రామాల్లో నేతలు, కార్యకర్తలు తరలివచ్చి సీఎం పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశంలో మండల పరిశీలకురాలు, వాడవల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సభ్యురాలు గుండవరపు పద్మావతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమ్మనబ్రోలు మాధవ, మండల ప్రధాన కార్యదర్శి సుదర్శి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జ్ పోలుబోయిన శ్రీనివాసులు, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి మద్దసాని మహేంద్ర, కార్యదర్శి దార్ల యలమందమ్మ, మండలంలోని అన్ని గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

మాచర్లలో ఐపీఎల్ తరహాలో ఎంపిఎల్
మండవ రవి

మండవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం
మట్టిలోని మాణిక్యాలను వెతకడానికి ఎంపిఎల్ ఒక వేదిక
యువతలో క్రీడా స్ఫూర్తిని నింపడమే ఎంపీఎల్ వేదిక లక్ష్యం

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 27)
మాచర్ల పట్టణంలో మండవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ తరహాలో మాచర్ల ప్రీమియర్ లీగ్ (ఎంపిఎల్) కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని మండవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మండవ రవి తెలిపారు. ఆదివారం నాడు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండవ రవి మాట్లాడుతూ గతంలో రామకృష్ణ యూత్ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వర్తించడం జరిగిందని అదే పందాలో నేడు మండవ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా యువతలో క్రీడా స్ఫూర్తిని నింపాలని లక్ష్యంతో మాచర్ల ప్రీమియర్ లీగ్ అనే పేరుతో క్రికెట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వెనుకబడిన పలనాడు ప్రాంతంలో మట్టిలో మాణిక్యాల ఎంతో మంది యువత సరైన ప్రోత్సాహం లేక వెలుగులోకి రావడం లేదని దానిని దృష్టిలో ఉంచుకొని ఉత్సాహవంతులైన, క్రీడలలో ప్రావీణ్యం కలిగిన క్రీడాకారులను వెలికి తీసి వారి తగిన గుర్తింపు తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఈ లీక్ మ్యాచ్‌లో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా రాష్ట్ర స్థాయిలలో గుర్తింపు తీసుకురావాలని సదుద్దేశంతో ఎంపీల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సుమారు మాచర్ల నియోజకవర్గం నుండి మాచర్ల ప్రీమియర్ లీగ్ కు 270 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా వారిలో ని ప్రతిభ ఆధారంగా జట్టుకు 20 ఆటగాళ్ల చొప్పున 8 జట్లను ఎంపిక చేయడం జరిగిందని, ఆ జట్టులను కొనడానికి ఎంతోమంది ముందుకు రావడం జరిగిందని, ఇది పలనాడు ప్రాంత ఖ్యాతి త్వరలో దిశ దిశలా వ్యాపించడానికి పునాదిగా తను భావిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఎంతో మంది స్పాన్సర్ ముందుకు రావడం ఆనందదాయకం అన్నారు. సుమారు 30 లక్షల రూపాయల వ్యాయంతో మండవ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మాచర్ల ప్రీమియర్ లీగ్ మ్యాచ్ని ప్రారంభించడం జరుగుతుందని, గెలుపొందిన ఆటగాళ్లకు ప్రత్యేక గుర్తింపుతో పాటు భారీగా బహుమతి ప్రధానం ఉంటుందని తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో క్రీడా కార్యక్రమాలను చేపట్టి వెనుకబడిన పలనాటి ప్రాంతం యొక్క ఖ్యాతిని రాష్ట్రస్థ, దేశస్థాయిలో విస్తరింప చేసేలా ఎంతోమంది క్రీడాకారులను తయారు చేసే వేదికగా పలనాడు ప్రాంతాన్ని మారుస్తానని తన సంపాదనలో 80% డబ్బును మండవ చారిటబుల్ ట్రస్ట్ కి వినియోగిస్తానని ఘంటాపదంగా చెప్పారు. పలనాటి ప్రాంతంలో యువతను చెడు వ్యసనాలకు దూరం చేస్తూ, క్రీడా స్ఫూర్తిని నింపుతూ మట్టిలోని మాణిక్యాలను వెతికి పలనాటి ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి మేము చేస్తున్న ఈ ప్రయత్నానికి పలనాటి ప్రాంత ప్రజల, క్రీడాభిమానుల తల్లిదండ్రుల ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ప్రీమియర్ లీగ్ ఆర్గనైజేషన్ సభ్యులు, వివిధ జట్ల క్రీడాకారులు, చెట్లను కొనుగోలు చేసిన స్పాన్సర్స్, క్రీడాభిమానులు పాల్గొన్నారు.



ఉచిత లైబ్రరీ ప్రారంభం
మానవత స్వచ్ఛంద సేవా సంస్థ పొదిలి శాఖ ఆధ్వర్యంలో
ఉచిత గ్రంధాలయం ఏర్పాటు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 27)
పొదిలిలో మానవతా ఏర్పడిన నాటినుండి నేటి వరకు అనేక సేవా కార్యక్రమాలతో పొదిలి పట్టణ, పరిసర ప్రాంత ప్రజల అభిమానాన్ని చూరగొంది. ఇప్పుడు మరొక అడుగు ముందుకేస్తూ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థిని, విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను ప్రభుత్వ ఉపాధ్యాయుడు నాసర్ యొక్క సహకారంతో ఆదివారం మానవతా కార్యాలయంలోని పై అంతస్తులో ఏర్పాటు చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రశాంత వాతావరణంలో అన్ని రకాల పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ అందుబాటులో వున్నట్లు ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ చక్కని అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మానవతా ఛైర్మెన్ కాటూరి వెంకట నారాయణ బాబు (పెదబాబు), పుస్తకాల దాత నాసర్, మాజీ జిల్లా అధ్యక్షుడు కాకునూరి యల్లమందారెడ్డి, కన్వీనర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, అధ్యక్షుడు సోమిశెట్టి చిరంజీవి, కార్యదర్శి చిట్టెంశెట్టి వెంకటకృష్ణ, కోశాధికారి అశోక్ బండి, ఉపాధ్యక్షుడు భూమా సుమంత్, కృష్ణ, కరీముల్లా బేగ్, యక్కలి శేషగిరి, శ్రావణి వెంకటేశ్వర్లు, వినోద్ రాజ్, ఎద్దు నగేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు త్వరలో భగవద్గీత శతక పద్య కంఠస్థ పోటీలు
శ్రీ గిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 27)
ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం గో క్షేత్ర భవనంలో ఆదివారం ఏర్పాటైన శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులలో పాల్గొన్న విద్యార్థులు భగవద్గీత శ్లోకాలతో పాటు భాగవత రామాయణ సంబంధమైన కథలను చెప్పి ఆకట్టుకున్నారు. శ్రీ గిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి మాట్లాడుతూ శ్రీ గిరి చిన్మయ బాలవిహార్ విద్యార్థులకు భగవద్గీత శ్లోకాలతో పాటు శతక పద్య కంఠస్థ పోటీలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎం వివిఎస్ శాస్త్రి మాట్లాడుతూ విద్యార్థులు భగవద్గీత శ్లోకాలు నేర్చుకోవడంతో పాటు భగవద్గీతావధానులుగా రూపొందేందుకు పట్టుదలతో కృషి చేయాలని కోరారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com